తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
03 జూన్ 2026
సంపుటి 03
సంచిక 233
పేజీలు 10
వెల రూ. 5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com

# అమరుల త్యాగఫలమే... తెలంగాణ రాష్ట్రం...




**సంక్షేమంతో సమగ్రాభివృద్ధి**

**ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ లక్ష్యం**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, జూన్ 2 : స్వరాష్ట్ర అస్తిత్వం కోసం దశాబ్దాల పాటు సాగిన ఉద్యమ పోరాటాలు, వేలాది మంది అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వేడుకల్లో పాల్గొన్న ఆయన, భద్రతా దళాల కవాతును పరిశీలించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు తెలంగాణ భవిష్యత్ అభివృద్ధి దిశగా ప్రజా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు.

తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులందరికీ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఘన నివాళులు అర్పించారు. వారి త్యాగాల వల్లే రాష్ట్రం సాధ్యమైందని, ఆ స్ఫూర్తితోనే ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. డిసెంబర్ 7, 2023న బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి తెలంగాణ అభివృద్ధి, పేదరిక నిర్మూలన, సామాజిక న్యాయం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ స్వప్నాన్ని సాకారం చేసిన మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్, యూపీఏ

➤ మిగతా 2వ పేజిలో..




## తెలంగాణలో జనసేన పోటీ ఖాయం: పవన్ కల్యాణ్

- తెలంగాణపై ప్రేమే కారణం
- విమర్శలకు ఘాటు సమాధానం
- ఎన్నికల్లో జనసేన బరిలోకి

హైదరాబాద్, జూన్ 2 తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామానికి తెరలేపుతూ జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంచలన ప్రకటన చేశారు. ఇకపై తెలంగాణలో జరిగే ఎన్నికల్లో జనసేన పార్టీ తప్పకుండా పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, తనపై వస్తున్న విమర్శలు,

➤ మిగతా 2వ పేజిలో..



## తెలంగాణకు చంద్రబాబు శుభాకాంక్షలు

- తెలుగు జాతి ఒక్కటే
- అభివృద్ధిలో పోటీ పడాలి
- ప్రపంచ స్థాయి నగరాల లక్ష్యం

అమరావతి, జూన్ 2 తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక

➤ మిగతా 2వ పేజిలో..

## విజయ్‌కి హైకోర్టులో ఊరట



- మనీల్యాండరింగ్ ఆరోపణలకు బ్రేక్
- కేసు విచారణ ముగింపు

చెన్నై, జూన్ 2 తమిళనాడు ముఖ్య మంత్రి విజయ్‌పై మనీ ల్యాండరింగ్ చట్టం కింద దర్యాప్తు చేపట్టాలంటూ దాఖలైన పిటిషన్‌కు మద్రాస్ హైకోర్టులో ముగింపు లభించింది. పిటిషనర్ స్వయంగా తన పిటిషన్‌ను ఉపసంహరించుకోవడంతో హైకోర్టు దానికి అనుమతి ఇచ్చి కేసును ముగించింది. దీంతో ఈ వ్యవహారంలో విజయ్‌కు తాత్కాలిక ఊరట లభించింది. మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎస్.ఏ. ధర్మాధికారి, న్యాయమూర్తి జీ. అరుల్ మురుగన్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. అయితే విచారణ ప్రారంభమైన సమయంలోనే పిటిషనర్ తన అభ్యర్థనను వెనక్కి తీసుకోవాలని కోర్టును కోరారు. దీంతో కోర్టు పిటిషన్ ఉపసంహరణకు అనుమతి మంజూరు చేసింది. పిటిషన్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం, 2015లో ఆదాయపన్ను శాఖ విజయ్ నివాసంలో సోదాలు నిర్వహించింది. ఆ సమయంలో ఆయన వద్ద సుమారు రూ.15 కోట్ల నగదు గుర్తించినట్లు

➤ మిగతా 2వ పేజిలో..

## తెలంగాణ కోసం పోరాటం కొనసాగిస్తాం....

- కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ విమర్శలు
- తెలంగాణ భవన్‌లో అవతరణ వేడుకలు
- ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు
- తెలంగాణ కోసం పోరాటం కొనసాగిస్తాం



హైదరాబాద్, జూన్ 2 : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై తీవ్ర విమర్శలు చేస్తూ రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై తన అభిప్రాయాలను వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు, తప్పుడు హామీలు, విష ప్రచారాలతో అధికారంలోకి వచ్చిందని కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికల

➤ మిగతా 2వ పేజిలో..



## ప్రజల రాష్ట్రంగా తెలంగాణ

- అమరవీరుల త్యాగాలకు నివాళి
- సంక్షేమంతో అభివృద్ధి లక్ష్యం
- ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా అడుగులు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

ఖమ్మం, జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అమరవీరుల త్యాగాల ఫలితంగా సాధించిన తెలంగాణను సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించే ప్రజల రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆశయాలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, సమగ్రాభివృద్ధిని కేంద్రంగా చేసుకుని ప్రభుత్వం

➤ మిగతా 2వ పేజిలో..

# తెలంగాణకు చంద్రబాబు శుభాకాంక్షలు

మాధ్యమ వేదిక ద్వారా స్పందించిన ఆయన, రెండు రాష్ట్రాలు భౌగోళికంగా విడిపోయినా తెలుగు జాతి ఎప్పటికీ ఒక్కటేనని పేర్కొన్నారు. తెలుగు ప్రజల మధ్య ఉన్న సాంస్కృతిక, భాషా, కుటుంబ బంధాలు ఎంతో గొప్పవని చంద్రబాబు అన్నారు. రాష్ట్రాల విభజన పరిపాలనా పరమైన అంశమే తప్ప ప్రజల మధ్య ఉన్న అనుబంధాన్ని ఎప్పటికీ విడదీయలేదని వ్యాఖ్యానించారు. ఉభయ రాష్ట్రాల ప్రజలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అభివృద్ధి రంగంలో ఆరోగ్యకరమైన పోటీతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. పెట్టుబడులు, పరిశ్రమలు, విద్య, సాంకేతికత, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో రెండు రాష్ట్రాలు దేశానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. రాబోయే రోజుల్లో తెలుగు ప్రజలు మరిన్ని విజయాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రపంచ స్థాయి నగరాలుగా ఎదగాలని చంద్రబాబు ఆకాంక్షించారు. ఆధునిక మౌలిక సదుపాయాలు, సాంకేతిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణలో ఈ రెండు నగరాలు అంతర్జాతీయ గుర్తింపు పొందాలని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారి ప్రతిష్ఠను మరింత పెంచే కేంద్రాలుగా అవి రూపుదిద్దుకోవాలని అన్నారు.ప్రతి తెలుగు కుటుంబం అభివృద్ధి ఫలాలను అందుకోవాలని, ఉన్నత జీవన ప్రమాణాలు సాధించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాల పరంగా ప్రతి కుటుంబం ముందుకు సాగేందుకు ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. 'వికసిత భారత్ -- 2047' లక్ష్య సాధనలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు కీలక పాత్ర పోషించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో తెలుగు రాష్ట్రాలు ముందుండాలని, ప్రపంచవ్యాప్తంగా తెలుగు జాతి ఖ్యాతిని మరింతగా చాటాలని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మరోసారి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అభివృద్ధి, శాంతి, సౌభాగ్యాలు చేకూరాలని ఆకాంక్షించారు.

# తెలంగాణ కోసం పోరాటం కొనసాగిస్తాం....



సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశ నుంచి వెనక్కి నెట్టిందని అన్నారు. రాష్ట్రంలో రైతులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. రైతులకు సరైన మద్దతు లేకపోవడం, పంటల కొనుగోళ్లలో జాప్యం, ఎరువుల సమస్యలు వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టాయని ఆరోపించారు. రైతుబంధు వంటి పథకాల అమలులో కూడా ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఉద్యోగాల భర్తీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కేటీఆర్ అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణ వెనుకబడుతోందని కేటీఆర్ పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం పెట్టుబడిదారులకు ఆకర్షణీయ గమ్యస్థానంగా ఉండేదని, ప్రస్తుతం పరిస్థితులు మారిపోయాయని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కూడా ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి క్షీణించిందని, వివిధ వర్గాల ప్రజలు ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారని కేటీఆర్ అన్నారు. తెలంగాణ అభివృద్ధి, రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అధికారం కోసం కాకుండా తెలంగాణ భవిష్యత్తు కోసం తమ పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల ఆశయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని కేటీఆర్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం మరో ప్రజా ఉద్యమానికి సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల రాష్ట్రంగా తెలంగాణ

అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి వర్గానికి అభివృద్ధి ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా, ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సాధికారత కార్యక్రమాలు, రైతు సంక్షేమ పథకాలు రాష్ట్రంలో సామాజిక భద్రతను బలోపేతం చేస్తున్నాయని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పేద కుటుంబాలకు భద్రత, గౌరవప్రదమైన జీవనం కల్పించడంలో ఈ పథకాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.

విద్య, వైద్యం, విద్యుత్, హరిత ఇంధన రంగాల్లో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలబెడుతున్నాయని భట్టి విక్రమార్క వివరించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా భవిష్యత్ తరాలకు బలమైన పునాది వేస్తున్నామని తెలిపారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత, ప్రతి యువకుడికి అవకాశం, ప్రతి రైతుకు భరోసా, ప్రతి మహిళకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అభివృద్ధి ఫలాలు గ్రామీణ ప్రాంతాల వరకు చేరేలా సమగ్ర కార్యాచరణ అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.ప్రజల భాగస్వామ్యంతో తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోందని భట్టి విక్రమార్క అన్నారు. అభివృద్ధి, సంక్షేమం సమన్వయంతో తెలంగాణను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రజల సహకారం అవసరమని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రాష్ట్ర చరిత్రలో చిరస్మరణీయమైన రోజని పేర్కొన్న ఉప ముఖ్యమంత్రి, అమరవీరుల త్యాగ స్ఫూర్తితో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాలని ఆకాంక్షించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందిస్తూ అభివృద్ధి పథంలో తెలంగాణను ముందుకు నడిపిస్తామని స్పష్టం చేశారు.

# అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం

➢ మొదటి పేజీ తరువాయి

చైర్‌పర్సన్ సోనియా గాంధీలకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఏర్పాటుకు వారు చేసిన కృషిని రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మరువరని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు. రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సవాళ్లతో కూడుకున్నప్పటికీ రైతులకు అండగా నిలిచేందుకు రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీ అమలు చేశామని చెప్పారు. గత రెండున్నరేళ్లలో వ్యవసాయం, రైతు సంక్షేమం కోసం లక్షా యాభై ఆరు వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసినట్లు వెల్లడించారు. రైతులు పండించిన ధాన్యం, మొక్కజొన్న, ఇతర పంటలకు కనీస మద్దతు ధర అందిస్తూ చివరి గింజ వరకు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. రైతులు దళారుల బారిన పడకుండా ప్రభుత్వం నేరుగా కొనుగోలు ప్రక్రియ నిర్వహిస్తోందన్నారు.తెలంగాణ నీటి సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్ర హక్కులను సాధించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టును పునరుద్ధరించి ఉత్తర తెలంగాణకు సాగునీరు అందించే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నీటి వనరుల వినియోగంలో రాజీ పడకుండా తెలంగాణ ప్రయోజనాలను కాపాడుతామని స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల వారు దాదాపు పది వేల కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారని తెలిపారు. ఐదు వందల రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని వివరించారు. మహిళా సంఘాలను ఆర్థిక శక్తి కేంద్రాలుగా తీర్చిదిద్దుతూ లక్షలాది మంది మహిళలను స్వయం ఉపాధి దిశగా నడిపిస్తున్నామని చెప్పారు.

యువతకు ఉద్యోగాల కల్పనలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పారదర్శక విధానాలతో అరవై ఏడు వేల ఏడు వందల అరవై మూడు ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని వెల్లడించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో సంస్కరణలు చేపట్టి రికార్డు స్థాయిలో నియామకాలు పూర్తి చేశామని చెప్పారు. రాబోయే రోజుల్లో కూడా నోటిఫికేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. విద్య ద్వారానే పేదరిక నిర్మూలన సాధ్యమని విశ్వసిస్తున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం విస్తృత చర్యలు చేపట్టామని, వేలాది పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులను ప్రారంభించినట్లు చెప్పారు. విద్యార్థులకు అల్పాహార పథకాన్ని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు విస్తరించనున్నట్లు ప్రకటించారు. నాణ్యమైన విద్య, ఆధునిక మౌలిక సదుపాయాలతో విద్యార్థులను ప్రపంచ స్థాయి పోటీలకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.పేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని ముఖ్యమంత్రి చెప్పారు. మొదటి ఏడాదిలోనే నాలుగున్నర లక్షల ఇళ్లను మంజూరు చేశామని, లక్ష ఇళ్ల నిర్మాణం ఇప్పటికే పూర్తైందని వెల్లడించారు. సెప్టెంబర్ 17 నాటికి మరో రెండు లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశాలు నిర్వహిస్తామని తెలిపారు. పేదలకు సొంత ఇల్లు అంటే ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. ఆహార భద్రత కోసం రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కొత్త రేషన్ కార్డులు జారీ చేశామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మూడు కోట్లకు పైగా ప్రజలకు నాణ్యమైన సన్నబియ్యం అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. గిగ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టం తీసుకువచ్చిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగుల కోసం కోటి రూపాయల బీమా పథకం, నగదు రహిత వైద్య సేవల కోసం ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ ట్రస్ట్ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.

హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి సేవల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఆధునిక మౌలిక సదుపాయాల అభివృద్ధి, మెట్రో విస్తరణ, పర్యావరణ పరిరక్షణ, మూసీ ప్రక్షాళన వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. ఆక్రమణలకు గురైన చెరువులు, ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటూ ప్రజల ఆస్తులను కాపాడుతున్నామని చెప్పారు.భారత్ ఫ్యూచర్ సిటీ, ఫోర్త్ సిటీ, మెట్రో విస్తరణ, బుల్లెట్ రైలు అనుసంధానం వంటి మహత్తర ప్రణాళికలతో తెలంగాణను ప్రపంచానికి గేట్‌వేగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి వెల్లడించారు. తెలంగాణ రైజింగ్--2047 దార్శనిక పత్రం ద్వారా 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పించినట్లు చెప్పారు. ఈ లక్ష్య సాధనలో ప్రజల సహకారం, ఆశీర్వాదం అవసరమని కోరుతూ జైహింద్, జై తెలంగాణ అంటూ తన ప్రసంగాన్ని ముగించారు.

# తెలంగాణలో జనసేన పోటీ ఖాయం: పవన్ కల్యాణ్


బెదిరింపులు, తెలంగాణపై చేస్తున్న దుష్ప్రచారానికి ఘాటుగా బదులిచ్చారు. తెలంగాణ తనకు ఎంతో ఆత్మీయమైన నేల అని, ఈ ప్రాంతంపై తనకు ఎనలేని ప్రేమ ఉందని పేర్కొన్నారు. కొందరు రాజకీయ నాయకులు, విశ్లేషకులు ఉద్దేశపూర్వకంగా తనపై ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.తాను ఎన్నడూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించలేదని పవన్ కల్యాణ్ మరోసారి స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన జరిగిన తీరును మాత్రమే ప్రశ్నించానని, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా పార్లమెంట్‌లో వ్యవహరించిన విధానాన్ని తప్పుపట్టానని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ఎప్పుడూ గౌరవించానని, సామాజిక న్యాయంతో కూడిన తెలంగాణ తన కల అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన యువత, అమరవీరుల త్యాగాలకు తనకు అపార గౌరవం ఉందన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా కొందరు తనను తెలంగాణ వ్యతిరేకిగా చిత్రీకరించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

తనపై వస్తున్న భూకబ్జా ఆరోపణలపైనా పవన్ తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్‌లో తాను చెరువు భూమిని ఆక్రమించానంటూ చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఆ భూమిని పరిశీలించాలని సవాల్ విసిరారు. తాను భూమి ఆక్రమించినట్లు నిరూపితమైతే ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవచ్చని, తనపై చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చని ప్రకటించారు. అధికార పదవుల కోసం రాజకీయాలు చేయడం తన లక్ష్యం కాదని, వ్యవస్థలో మార్పు తీసుకురావడమే తన ధ్యేయమని స్పష్టం చేశారు. తెలంగాణలో ముఖ్యమంత్రి అవ్వాలనే ఆశ తనకు లేదని, ప్రజల సమస్యల పరిష్కారమే తన రాజకీయాల ఉద్దేశమని తెలిపారు.తెలంగాణలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని కార్యకర్తలు, నాయకులు ఎప్పటి నుంచో కోరుతున్నారని పవన్ తెలిపారు. అందుకే ఇకపై రాష్ట్రవ్యాప్తంగా స్వయంగా పర్యటించి పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్తానని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో జనసేన తప్పకుండా పోటీ చేస్తుందని, ఎవరి బెదిరింపులకు భయపడబోదని హెచ్చరించారు. తెలంగాణలో ప్రజా సమస్యలపై మాట్లాడతామని, అన్యాయాలను ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ భారతదేశంలో అంతర్భాగమని, ఎవరూ తమ ఇష్టానుసారం ఎవరికైనా ప్రవేశం నిరాకరించలేరని పేర్కొన్నారు. ప్రజా గాయకుడు గద్దర్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని కూడా పవన్ భావోద్వేగంగా గుర్తు చేసుకున్నారు. గద్దర్ జీవించి ఉన్న సమయంలో ఆయనకు అవసరమైన సహాయం చేశానని, ఆయన తనను ఎంతో ఆప్యాయంగా చూసేవారని చెప్పారు. గద్దర్ బతికున్నప్పుడు పట్టించుకోని వారు ఇప్పుడు ఆయన పేరును రాజకీయాల కోసం ఉపయోగించుకోవడం విచారకరమన్నారు. తనకు వామపక్షాలు, కుడిపక్షాలు అనే భావజాలాల కంటే మానవతా విలువలే ముఖ్యమని తెలిపారు. గద్దర్ చివరి రోజుల్లో కూడా యువత భవిష్యత్తుపై ఆలోచించారని, ఆ సందేశాన్ని సమాజానికి చేరవేయడం మన బాధ్యత అని అన్నారు.ఆంధ్రా, తెలంగాణ ప్రజల మధ్య కొందరు కావాలనే విద్వేషాలు రెచ్చగొడుతున్నారని పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. నాయకుల తప్పులను ప్రజలపై మోపడం సరికాదని, ప్రాంతీయ ద్వేషాలు దేశ సమగ్రతకు హానికరమని హెచ్చరించారు. తెలంగాణలో పరిశ్రమలు రాకపోయినా, ఉపాధి సమస్యలు ఉన్నా వాటికి ఆంధ్ర ప్రజలను బాధ్యులను చేయడం సరైన విధానం కాదన్నారు. ప్రజలు వేరు, పాలకులు వేరు అనే విషయాన్ని గుర్తించాలని సూచించారు. దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాల ప్రజలు పరస్పర గౌరవంతో జీవించాలని, భారతీయులుగా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణపై తన ప్రేమను ఎవరూ ప్రశ్నించలేరని, రాష్ట్ర ప్రజలతో కలిసి పనిచేయడం కొనసాగిస్తానని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# తెలంగాణ ఆశయాలు నెరవేరాలి

- **బీజేపీ కార్యాలయంలో వేడుకలు**
- **కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై విమర్శలు**
- **బీజేపీకి అవకాశం ఇవ్వాలి**
- **మంత్రి బండి సంజయ్ కుమార్**

హైదరాబాద్, జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించినప్పటికీ ఉద్యమ ఆశయాలు, లక్ష్యాలు మాత్రం పూర్తిస్థాయిలో నెరవేరలేదని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. తెలంగాణ కోసం వేలాది మంది యువకులు, విద్యార్థులు పోరాడి ప్రాణత్యాగాలు చేశారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా పాలన జరగలేదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై తీవ్ర విమర్శలు చేసిన ఆయన, తెలంగాణ అమరవీరుల త్యాగాల ఫలితంగా అధికారంలోకి వచ్చిన కేసీఆర్ కుటుంబ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చారని ఆరోపించారు. రాష్ట్రాన్ని భారీ అప్పుల ఊబిలోకి నెట్టారని విమర్శించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరకుండా పోయాయని అన్నారు.





కాంగ్రెస్ ప్రభుత్వంపైనా బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి వస్తున్న నిధులను కూడా సమర్థంగా వినియోగించుకోవడంలో ప్రభుత్వం విఫలమవుతోందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 'వికసిత్ భారత్' లక్ష్యంతో తెలంగాణకు భారీగా నిధులు కేటాయిస్తోందని చెప్పారు. మౌలిక సదుపాయాలు, జాతీయ రహదారులు, రైల్వేలు, విద్య, వైద్యం తదితర రంగాల్లో కేంద్రం తెలంగాణ అభివృద్ధికి సహకరిస్తోందని వివరించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రజలు కొత్త ప్రత్యామ్నాయాన్ని ఆలోచించాల్సిన సమయం వచ్చిందని బండి సంజయ్ అన్నారు. మోసం చేసిన హస్తం, ద్రోహం చేసిన కారుకు ప్రజలు ఇప్పటికే సమాధానం చెప్పారని పేర్కొన్నారు. కేంద్ర నిధులను సమర్థంగా వినియోగిస్తూ నిజాయితీతో పని చేసే బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని తెలంగాణ సమాజాన్ని కోరారు.తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన, రాష్ట్ర సమగ్రాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, రైతుల సంక్షేమం కోసం బీజేపీ కట్టుబడి పనిచేస్తుందని బండి సంజయ్ స్పష్టం చేశారు. తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు.

# విజయ్‌కి హైకోర్టులో ఊరట

ఆరోపణలు వచ్చాయి. ఆ మొత్తం ఒక సినిమా పారితోషికానికి సంబంధించినదిగా భావించినప్పటికీ, ఆదాయ వివరాల్లో దాన్ని పూర్తిగా వెల్లడించలేదని పిటిషనర్ ఆరోపించారు.ఈ నేపథ్యంలో ఆదాయపన్ను శాఖ గతంలో విజయ్‌పై సుమారు రూ.1.5 కోట్ల జరిమానా విధించినట్లు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆ జరిమానాపై విజయ్ హైకోర్టును ఆశ్రయించగా, ఆ పిటిషన్‌ను ఈ ఏడాది ఫిబ్రవరిలో కోర్టు తిరస్కరించింది. అనంతరం ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ కొత్తగా మరో పిటిషన్ దాఖలైంది. విజయ్‌పై మనీల్యాండరింగ్, మోసం, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఆదాయ వివరాలు దాచిపెట్టిన అంశంపై దర్యాప్తు జరపాలని పిటిషనర్ కోర్టును కోరారు. అలాగే ఐటీ చట్టం కింద చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అయితే పిటిషన్‌ను కొనసాగించబోమని పిటిషనర్ కోర్టుకు తెలియజేయడంతో కేసు విచారణ అక్కడితో ముగిసింది. పిటిషన్ ఉపసంహరణతో ప్రస్తుతం ఈ వ్యవహారంపై ఎలాంటి తదుపరి న్యాయపరమైన ఆదేశాలు వెలువడలేదు. దీంతో తమిళనాడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారిన ఈ కేసు తాత్కాలికంగా ముగిసినట్లైంది.

## ఖమ్మం టిడిపి కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో** : తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ 12 సంవత్సరాల సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం టీడీపీ కార్యాలయంలో టిడిపి జెండా జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులు ప్రొఫెసర్ జయశంకర్, చాకలి ఐలమ్మ, ల చిత్రపటాలకు నివాళులర్పించి ఘనంగా తెలంగాణ ఆవిర్భవ వేడుకలు నిర్వహించి, తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూఅమరవీరుల త్యాగాల ఫలంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని ఆకాంక్షించారు.గ్రామాల అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని, దానికి ప్రభుత్వాలు, పాలకులు, నిబద్ధతతో వ్యవహరించాలని లేకుంటే తెలుగుదేశంపార్టీ ప్రజల పక్షాన నిలబడుతుందని హెచ్చరించారు. నాయకులు ఒక్కొక్కరుగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కేతినేని హరీష్, కొండబాల కర్ణాకర్, వనమా వాసు, వడ్డేం విజయ్, గుత్తా సీతయ్య, పారిస్ వెంకన్న, మీగడ రామారావు, వాసిరెడ్డి భాస్కరరావు, పాలడుగు కృష్ణ ప్రసాద్, గుండెపిన్ని నాగేశ్వరరావు, బోయిన వెంకన్న, మహిళా నాయకురాళ్ళు మేకల సత్యవతి, తాడిశెట్టి స్వాతి, మందపల్లి రజిని, కామ అనిత, లావణ్య, చింతనిప్పు నాగేశ్వరరావు, కూచిపూడి జై, కన్నీటి పృథ్వి, నల్లమల శ్రీనివాస్, బోడెపుడి రవి, చంద్ర రవి, అశ్విని కుమార్, రాయల కోటేశ్వరరావు, బిక్షపతి, నల్లమోతు సత్యనారాయణ, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు,చారి,నరసింహారావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణరాష్ట్ర అవతరణ వేడుకలు



**జఫర్గడ్ ప్రతినిధి, జూన్ 2,(తరంగాలు):** మండలంలోని ఈ తమ్మడపల్లి గ్రామంలో తెలంగాణ అవతరణ దినోత్సవం మన రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు స్మరించుకుంటు సర్పంచ్ అన్నం స్వప్న బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించడం జరగడం శుభపరిణామం.గ్రామ భద్రతకు పెద్దపీట శాంతిభద్రతల పరిరక్షణ కోసం, నేరాల నియంత్రణ కోసం గ్రామస్థులందరూ ఒకతాటిపైకి వచ్చి, తమ సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం చాలా బాధ్యతాయుతమైన విషయం. ఇది ఇతర గ్రామాలకు కూడా ఆదర్శం.మహిళా సాధికారత – స్వయం ఉపాధి భద్రకాళి మహిళా శక్తి సంఘం ఆధ్వర్యంలో గ్రామంలోనే ఫర్టిలైజర్ (ఎరువుల) షాపు ప్రారంభించినారు. దీనివల్ల రైతులకు సకాలంలో ఎరువులు అందుబాటులోకి రావడమే కాకుండా, మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఇదొక గొప్ప అవకాశం.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముక్కెర గంగరాజు ఎ ఈ ఓ, ఏవో ఏపీఎం గ్రామపంచాయతీ కార్యదర్శి, పాలకమండలి, సిబ్బంది గ్రామ ప్రజలు యవకులు పాల్గొనడం జరిగింది.

### పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ కు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ స్వాగతం పలికారు.అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ఉప ముఖ్యమంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు కవాతు నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అడిషనల్ డీసీపీ అడ్మిన్,రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం, పోలీస్ హెడ్ క్వాటర్స్ లో అడిషనల్ డీసీపీ కుమారస్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు పోలీస్, హోంగార్డు,మినిస్ట్రీయల్ స్టాఫ్ సిబ్బందికి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



# అర్హులైన పేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు



- **పండితాపురంలో ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశం, ఇండ్ల మంజూరు పట్టాలు పంపిణీ కార్యక్రమం**
- **పాల్గొన్నఎమ్మెల్యే కోరం కనకయ్య, రాంరెడ్డి గోపాల రెడ్డి, మల్లి బాబు యాదవ్,**

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** తెలంగాణ రాష్ట్రంలో గుడిసెలు లేకుండా చేయాలనే లక్ష్యంతో అర్హులైన ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు నిర్మించాలని సదుద్దేశంతో రేవంత్ రెడ్డి హయాంలో ప్రజా పాలన ప్రభుత్వం అభివృద్ధి దిశగా దూసుకెళ్తుందని, ఓర్వలేని రాజకీయ పార్టీలు జీర్ణించుకోలేక తమ మనుగడ దెబ్బతింటుందని ప్రజలలో అపోహలు సృష్టిస్తున్నారని, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో 13వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి పండుగ వాతావరణం లో జరిగినసురబి వీరన్న,బొమ్మగాని నాగేంద్రబాబు, ఆవుల వెంకన్న ల ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశం, గిరిజనులకు పట్టాల పంపిణీ కార్యక్రమం,ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు,టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, షేక్ ఫతే మహమ్మద్, ఏపూరి మహేందర్ పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, తోటకూరి శివయ్య ల తో కూడి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు కనీస అవసరాలు కూడు గూడు బట్టల ని ప్రధానంగా గూడు ప్రతి కుటుంబానికి అవసరమని, అది కూడా గాలి వస్తే ఎగిరిపోయే గుడిసెలు ఉండకూడదని,పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి ప్రతి పేదవాడికి రాజకీయాలు వర్గాల కతీతంగా పక్కా ఇల్లు నిర్మించి ఇస్తుందని, స్థలము లేని వారికి కూడ స్థలం ఇప్పించడం జరుగుతుందని, లబ్ధిదారులు ఎంత వీలైతే అంత తొందరగా ఇల్లు కట్టుకోవాలని, బిల్లులు దశలవారీగా, పారదర్శకంగా మంజూరు చేయడం జరుగుతుందని, పేదల గురించి బీసీ ఎస్సీ ఎస్టీల గురించి ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని,గతంలో ఇందిరమ్మ హయాంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కూడా పక్కా ఇండ్లను నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆరేం రవి మాజీ ఎంపీపీ జడ్పిటిసి మా లోతుసరిరాం నాయక్, ఇల్లందు ఏఎంసి చైర్మన్ రాంబాబు, డైరెక్టర్ గబ్రు నాయక్, కొమ్మి నేపల్లి సర్పంచ్ ధరావత్ అనురాధ ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, రిక్కి తండా సర్పంచ్ రమాదేవి, గుగులోత్ రవి బానోతు లాల ఎడ్లపల్లి బాబు పుచ్చకాయల అప్పారావు, రాయల లక్ష్మయ్య రాందాస్ కిషన్ బొడ్డు లక్ష్మీనారాయణ, సత్తి వీరబాబు, కొమ్మినేని శ్రీనివాసరావు, భూక్యా నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాద్, బండి ఉపేందర్ బండి ఎల్లయ్య, నాగరాజు,మండలానికి చెందిన సర్పంచులు, ఉప సర్పంచులు, ఎండిఓ, ఏవో, అధికారులు పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జూన్. 02, తరంగాలు:** కేసముద్రం పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వ్యవసాయ మార్కెట్ ఆవరణలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలోఎంపిడివో క్రాంతి, తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ జి.వివేక్, పోలీస్ స్టేషన్లో సెకండ్ ఎస్సై నరేష్,జాతీయపతకాలను ఆవిష్కరించారు.ఆయా కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ రాగం ఎర్రయ్య, ఎంపీఓ తోట హరీష్,రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది,పంచాయతీరాజ్ సిబ్బంది,ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




### తెలంగాణ అమరవీరుల త్యాగాల

## ఫలితమే రాష్ట్రం: యాకాంతం గౌడ్

కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి, జూన్. 0 2, తరంగాలు:కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో మంగళవారం తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వేలాది మంది అమరవీరులు చేసిన త్యాగాలు, ఉద్యమకారులు సాగించిన పోరాటాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను విద్యార్థులకు వివరించి, అమరవీరుల ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.రాష్ట్ర ఏర్పాటు వెనుక ఉన్న సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను వివరిస్తూ తెలంగాణ సాధనలో యువత పాత్రను గుర్తు చేశారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమని అన్నారు. విద్యార్థులు రాష్ట్ర చరిత్రను తెలుసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అట్టహాసంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**పర్వతగిరి,జూన్ 2 (తరంగాలు):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు పర్వతగిరి పట్టణ కేంద్రంలో భారత్ పెట్రోల్ బంక్ చౌరస్తా మరియు స్వర్గీయ మాజీ ఎంపీపీ వర్ధినేని దేవేందర్ రావు విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి జాతీయ జెండాను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనేది ఎన్నో ఏళ్ల ఉద్యమాలు,త్యాగాలు,ఆకాంక్షలు, అమరవీరుల బలిదానాల ఫలితమని,ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు,విద్యార్థులు, ఉద్యోగులు,మేధావులు మరియు అమరవీరుల త్యాగాలను తెలంగాణ సమాజం ఎప్పటికీ మరువదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తూ దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక శాసనసభ్యులు కె.ఆర్ నాగరాజు పారదర్శక పాలన, ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతోందని అన్నారు. కాంగ్రెస్ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, కార్మికులు, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుంటోందని పేర్కొన్నారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో సానుకూల మార్పుల

## రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుంది - బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు



**పర్వతగిరి,జూన్ 2, (తరంగాలు)**: మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో,మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ జెండాతో పాటు,బీఆర్ఎస్ పార్టీ గులాబీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో ఉద్యమకారులు అమరులై తమ ప్రాణాలను అర్పించారని, అనేక మంది ఉద్యమకారులు ప్రాణాలకు తెగించి పోరాడిన ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని గుర్తుచేశారు.వారి త్యాగాలు,పోరాటాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం గత పదేళ్లలో అభివృద్ధి,సంక్షేమ రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు.రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని మరోసారి ప్రజల ఆశీర్వాదాలతో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి,రాష్ట్ర అభివృద్ధికి నూతన దిశానిర్దేశం చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏయంసీ మాజీ డైరెక్టర్లు,బోయినపెల్లి యుగేందర్ రావు, పట్టాపురం ఏకాంతం గౌడ్,మాజీ జడ్పీటీసీ లూనావత్ పంతులు,మాజీ మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్,మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్, స్థానిక మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు,మాజీ సర్పంచ్ లు అమడగాని రాజు యాదవ్, మండల,గ్రామ నాయకులు,స్థానిక వార్డు సభ్యులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# దండెత్తడానికి తెలంగాణ పాలస్తీనా కాదు

- **ఆధిపత్య రాజకీయాలకు చెక్ సహజీవన తెలంగాణకు జై**

జఫర్గడ్ ప్రతినిధి, జూన్ 2,(తరంగాలు): తెలంగాణ ఆత్మగౌరవాన్ని పరీక్షించే వారికి చరిత్రే సమాధానం చెబుతుంది

తెలంగాణ ఒక విశ్వనగర సంస్కృతికి ప్రతీక. వందల ఏళ్లుగా పొట్టచేత బట్టుకొని దేశం నలుమూలల నుంచి వచ్చిన వారిని అక్కున చేర్చుకున్న నేల. ఇక్కడి మట్టిని ప్రేమించిన వారిని తనవారిగా చేసుకున్న చరిత్ర తెలంగాణది. అందుకే తెలంగాణను డిక్షనరీలో కాదు, ఇక్కడి ప్రజల గుండెల్లో వెతకాలి.ఈ నేలపై అన్నం తిని, ఇక్కడే ఎదిగి, తెలంగాణ భాషను, యాసను ఎగతాళి చేసిన వారినీ ఈ ప్రజలు చూశారు. సచివాలయాల్లో చక్రం తిప్పుతూ తెలంగాణను వలస ప్రాంతంగా మార్చిన పాలకులను కూడా చూశారు. నీళ్లు, నిధులు, నియామకాలలో జరిగిన అన్యాయాలను భరించారు. అయినా చివరికి అలుపెరుగని పోరాటంతో, వేలాది మంది త్యాగాలతో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకుని తమ ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకున్నారు.రాష్ట్రం ఏర్పడి పుష్కరకాలం దాటిపోయింది. ఎవరి ప్రాంతాన్ని వారు అభివృద్ధి చేసుకోవాల్సిన సమయంలో కూడా కొందరు ఆంధ్ర రాజకీయ నాయకులు తెలంగాణ పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు. తమ ప్రాంత ప్రజల సమస్యలపై సమాధానం చెప్పలేని వారు తెలంగాణపై అక్కసు వెళ్లగక్కడం ద్వారా ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు.విడిపోయి పన్నెండు సంవత్సరాలు గడిచినా రాజధాని నిర్మాణం పూర్తి చేయలేని పాలకులు, తెలంగాణపై నిత్యం విమర్శలు చేస్తూ రెండు ప్రాంతాల ప్రజల మధ్య విద్వేషాలను పెంచే



ప్రయత్నం చేయడం బాధాకరం. తెలంగాణ తమ సామంత రాజ్యమన్న భావనతో ఇంకా ప్రవర్తించడం మరింత విచారకరం.తెలంగాణ ప్రజలు ఎప్పుడూ ఇతర ప్రాంతాల ప్రజలను శత్రువులుగా చూడలేదు. ఈ దేశంలో ఎక్కడైనా జీవించే హక్కు ప్రతి భారత పౌరుడికీ ఉంది. ఆంధ్రా ప్రజలు కూడా ఇక్కడ ఉండొచ్చు, వ్యాపారాలు చేసుకోవచ్చు, అభివృద్ధిలో భాగస్వాములు కావచ్చు. కానీ తెలంగాణ చరిత్రను, సంస్కృతిని, ప్రజల మనోభావాలను గౌరవించడం కూడా అంతే అవసరం.

తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగిన రోజుల్లో కూడా సాధారణ ఆంధ్ర ప్రజలపై ఎక్కడా దాడులు జరగలేదు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉద్యమ జ్వాలల్లో ఉన్న సమయంలో కూడా ఇడ్లీ బండ్లు పెట్టుకుని జీవనం సాగిస్తున్న సాధారణ ఆంధ్ర ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగలేదు. ఎందుకంటే తెలంగాణ పోరాటం ప్రజలపై కాదు, అన్యాయ వ్యవస్థలపై.నేడు కొందరు రాజకీయ స్వార్థాల కోసం తెలంగాణ చరిత్ర తెలియని వారిని ముందుకు నెట్టి విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ పేరుతో చిచ్చు పెట్టి రాజకీయ లాభాలు పొందాలనుకునే శక్తులను ప్రజలు గుర్తించాలి. తెలంగాణ ఉద్యమానికి మద్దతుగా నిలిచిన ఆంధ్ర ప్రాంత ప్రజలను, మేధావులను,ప్రజాస్వామ్యవాదులను కూడా ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి.ప్రాంతాల మధ్య స్నేహం చెడగొట్టే కుట్రలను ఉభయ ప్రాంతాల మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, యువత కలిసి అడ్డుకోవాలి. ఎందుకంటే ప్రజల మధ్య ప్రేమ ఉన్నచోట రాజకీయ విద్వేషాలు నిలవవు.తెలుగు జాతి మనది, నిండుగా వెలుగు జాతి మనది అని సినారె చెప్పిన మాటలు నేడు మరింత ప్రాసంగికంగా మారాయి. రెండు ప్రాంతాల ప్రజలు పరస్పర గౌరవంతో, సమానత్వంతో ముందుకు సాగితేనే అభివృద్ధి సాధ్యమవుతుంది.తెలంగాణ సహనాన్ని బలహీనతగా భావించే వారికి ఒక విషయం స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ప్రజలు సహజీవనాన్ని నమ్ముతారు. గౌరవాన్ని ఇస్తారు. కానీ తమ ఆత్మగౌరవాన్ని అవమానించే ప్రయత్నాలను మాత్రం ఎన్నటికీ సహించరు.ఆంధ్రప్రదేశ్ ఇజ్రాయెల్ కాదు తెలంగాణ పాలస్తీనా కాదు. హైదరాబాద్ గాజా అంతకన్నా కాదు.ఇది పోరాటాలతో సాధించుకున్న ప్రజల రాష్ట్రం. త్యాగాలతో నిర్మించుకున్న ఆత్మగౌరవ భూమి. దండెత్తి జయించే ప్రాంతం కాదు గౌరవించి కలిసి నడవాల్సిన నేల.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. అమరవీరులకు జోహార్లు.

# అర్హులైన పేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు



- **పండితాపురంలో ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశం, ఇండ్ల మంజూరు పట్టాలు పంపిణీ కార్యక్రమం**
- **పాల్గొన్నఎమ్మెల్యే కోరం కనకయ్య, రాంరెడ్డి గోపాల రెడ్డి, మల్లి బాబు యాదవ్,**

**ఇల్లందు ప్రతినిధి జూన్ 2, ( తరంగాలు):** తెలంగాణ రాష్ట్రంలో గుడిసెలు లేకుండా చేయాలనే లక్ష్యంతో అర్హులైన ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు నిర్మించాలని సదుద్దేశంతో రేవంత్ రెడ్డి హయాంలో ప్రజా పాలన ప్రభుత్వం అభివృద్ధి దిశగా దూసుకెళ్తుందని, ఓర్వలేని రాజకీయ పార్టీలు జీర్ణించుకోలేక తమ మనుగడ దెబ్బతింటుందని ప్రజలలో అపోహలు సృష్టిస్తున్నారని, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. కామేపల్లి మండలంపండితాపురం గ్రామంలో 13వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి పండుగ వాతావరణం లో జరిగిన సురబి వీరన్న,బొమ్మగాని నాగేంద్రబాబు, ఆవుల వెంకన్న ల ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశం, గిరిజనులకు పట్టాల పంపిణీ కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, షేక్ ఫతే మహమ్మద్, ఏపూరి మహేందర్ పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, తోటకూరి శివయ్య ల తో కూడి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలకు కనీస అవసరాలు కూడు,గూడు, బట్టల ని ప్రధానంగా గూడు ప్రతి కుటుంబానికి అవసరమని, అది కూడా గాలి వస్తే ఎగిరిపోయే గుడిసెలు ఉండకూడదని, పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి ప్రతి పేదవాడికి రాజకీయాలు వర్గాల కతీతంగా పక్కా ఇల్లు నిర్మించి ఇస్తుందని, స్థలము లేని వారికి కూడ స్థలం ఇప్పించడం జరుగుతుందని, లబ్ధిదారులు ఎంత వీలైతే అంత తొందరగా ఇల్లు కట్టుకోవాలని, బిల్లులు దశలవారీగా, పారదర్శకంగా మంజూరు చేయడం జరుగుతుందని, పేదల గురించి బీసీ ఎస్సీ ఎస్టీల గురించి ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, గతంలో ఇందిరమ్మ హయాంలో, వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కూడా పక్కా ఇండ్లను నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆరేం.రవి, మాజీ ఎంపీపీ జడ్పిటిసి మాలోత్ సరిరాం నాయక్, ఇల్లందు ఏఎంసి చైర్మన్ రాంబాబు, డైరెక్టర్ గబ్రు నాయక్, కొమ్మి నేపల్లి సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, రిక్కి తండా సర్పంచ్ రమాదేవి, గుగులోత్ రవి ,బానోతు లాల, ఎడ్లపల్లి బాబు, పుచ్చకాయల అప్పారావు, రాయల లక్ష్మయ్య, రాందాస్, కిషన్, బొడ్డు లక్ష్మీనారాయణ, సత్తి వీరబాబు, కొమ్మినేని శ్రీనివాసరావు, భూక్యా నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాద్, బండి ఉపేందర్ బండి ఎల్లయ్య, నాగరాజు, మండలానికి చెందిన సర్పంచులు, ఉప సర్పంచులు, ఎండిఓ, ఏవో, అధికారులు పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జఫర్గడ్ ప్రతినిధి, జూన్. 02, (తరంగాలు):** జఫర్గడ్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ,మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలోఎంపిడివో, తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ శ్రీనివాస్ , పోలీస్ స్టేషన్లో ఎస్సైబి రామారావు , అగ్రికల్చర్ కార్యాలయంలో ఏవో నర్సింగరావు జాతీయ పతకాలను ఆవిష్కరించారు.ఆయా కార్యక్రమంలో ఆర్ ఐ దేవేందర్ నాయక్ ,రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది,పంచాయతీరాజ్ సిబ్బంది,ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అవిశ్రాంత పోరాట

## ఫలితం అమరవీరుల త్యాగఫలం

- ఆశయాల సాకారరూపం ఆకాంక్షలు ఫలించిన తరుణం.
- తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు • కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన
- ఎమ్మెల్యే- దొంతి మాధవరెడ్డి




**నర్సంపేట ప్రతినిధి, జూన్:02( తరంగాలు)**
జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నర్సంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మునిసిపల్ చైర్పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ ,వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా ,పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట టౌన్ ప్రెసిడెంట్ పంబీ వంశీకృష్ణ ,పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ధోని కీర్తన,నర్సంపేట మండల అధ్యక్షుడు కత్తి కిరణ్,కౌన్సిలర్లు బత్తిని రాజేందర్,వేముల సంధ్య సాంబయ్య,పొన్నాల మనీషా,చీకటి స్వరూప ఓదేలు,కాంపెల్లి వీణ విజేందర్ రెడ్డి,వేల్పుల శ్రీలత,మాదాస్ రవి,ఎలకంటి విజయ్ కుమార్,బాణాల ప్రసన్న, మేఘన శ్యామ్,మత్తు రాథోడ్,ఇస్లావత్ రామ గోపి, హయుబ్,సీనియర్ నాయకులు చింతల సాంబరెడ్డి,బైరి మురళి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్, దండం రతన్ కుమార్,రవి,మధు,శీను,అరుణ,పద్మ భాయ్,దితరులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ సహకారంతోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు

- జాతీయ జెండా ఆవిష్కరించిన-
- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు, ఏఎంసి వైస్ చైర్మన్ - శాఖమూరి హరిబాబు



**నర్సంపేట ప్రతినిధి, జూన్:02( తరంగాలు)**
నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మండల పార్టీ అధ్యక్షుడు, ఏఎంసి వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం హరిబాబు మాట్లాడుతూ సోనియా గాంధీ సహకారంతోనే ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ ఏర్పడిందని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేశారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ సహకారం చేశారని, ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను, సుదీర్ఘ పోరాటాలను దృష్టిలో ఉంచుకొని ఆమె ప్రత్యేక చొరవ తీసుకొని 2013 లో యూపీఏ ప్రభుత్వంలో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆమోదం తెలిపిందని, తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చిన నాయకురాలిగా కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు ఆమెను తెలంగాణ మాతృమూర్తిగా పిలుచుకుంటారని తెలిపారు. అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చలిగంటి మల్లికార్జున్, శాఖమూరి ముఖేష్, మండల నాయకులు దేవినేని వేణుగోపాల్ రావు, రాగం సాంబయ్య, రెడ్డి నాగార్జున రెడ్డి, కసుపాద సాంబయ్య, మఠ్రి ప్రభాకర్, జటంగి నాగరాజు మరియు నాయకులు జుర్రు యాకయ్య, భీమ గాని సురేష్, కందుల సాంబయ్య, మఠ్రి దావీదు, మఠ్రి సాలయ్య, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

- పట్టణంలోని అమర వీరుల స్థూపానికి నివాళర్పిశీచి, గులాబీ జెండా మరియు జాతీయ జెండాను ఆవిష్కరించిన
- ఉద్యమ నేత, బి.ఆర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే- పెద్ది సుదర్శన్ రెడ్డి

తెలంగాణ రాష్ట్ర మరియు వరంగల్ జిల్లా,నర్సంపేట నియోజకవర్గ ప్రజ లందరికీ, ఉద్యమ నేత, బి ఆర్ ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా మాట్లాడుతూతెలంగాణ సాధన సందర్భంగా అసవులు బాసిన అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ కేసీఆర్ నాయ కత్వంలో మలిదశ ఉద్యమంలో భాగస్వామ్యులైనటువంటి ఉద్యమకారులందరికీ, ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి గత దశాబ్ది కాలం నాటి అభివృద్ధి ఈ దేశానికి ఆదర్శనీయమైనది అందరూ సంతోషంగా ఉండే అభివృద్ధి కేసీఆర్ నాయకత్వంలోతెలంగాణ రాష్ట్ర సాధన తో పాటు 10 సంవత్సరాల పాలన అద్భుతంగా చేసి సాగు నీరు, తాగునీరు, ఉద్యమం అన్ని రకాల అభివృద్ధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం ముందు చూపుతో రాబోయే 100 సంవత్సరాలకు గట్టి పునాదులు ను నిర్మించినటువంటి ఘనత కేసీఆర్ కి బిఆర్ఎస్ పార్టీ కి దక్కిందన్నారు.ఇటీవల కాలంలో అనేక హామీలిచ్చి ప్రభుత్వం లోకి వచ్చినటువంటి అసమర్థ మోసపూరిత మైనటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తరువాత అభివృద్ధి విచ్చినమైనది.గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా పూర్తిగా దెబ్బ తిన్నది, భూముల విలువలు తగ్గినాయి, ఎక్కడ కూడా ఒక్క సంక్షేమ పథకాలు అమలు చేయక పోవడం, ఇచ్చిన ఒక్క హామీని కూడా నేరవేర్చలేదు మళ్ళీ కొత్త రాజకీయ లకు తెరలేపినారు, అందరూ ఒకటి అయ్యి కేసీఆర్ వ్యతిరేక శక్తులుగా వివిధ పార్టీలలో ఉండి ముసుగులు ధరించిన వాళ్ళు కూడా వాళ్ళ ముసుగులు



అన్ని ఇటీవలేతొలుగుతున్నాయి.ఆంధ్రా మరియు తెలంగాణలో , మరియు డిల్లీలో ఉన్నబడినటు వంటి నాయకత్వాలు అందరూ కూడ బలక్కుని తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారు. మన గుండెలపైన కాలు పెట్టీ తొక్కే ప్రయత్నం చేస్తున్నారు, తెలంగాణ స్వయం పాలనను విచ్చిన్నం చేసి స్వయం పాలన అస్తిత్వమే దెబ్బతినే కుట్ర చేస్తున్నారు. దీనిపట్ల మరో పోరాటానికి కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉంది దానికి బిఆర్ఎస్ శ్రేణులందరూ సిద్ధంగా ఉన్నారనీ ప్రతిజ్ఞ చేశారు. లక్షలాది మంది బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు జరుగుతున్న కుట్రలను చేధించాలి. తెలంగాణ మేధావి వర్గాలు, ఉద్యోగులు, విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలు కూడా జరుగుతున్న పరిణామాలను పరిశీలన చేయాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్, పట్టణ పార్టీ అధ్యక్షులు,జిల్లానాయకులు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు, రూరల్ మండలం మాజీ అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, మైనార్టీ సెల్ అధ్యక్షులు, మహిళా విభాగం బాధ్యులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, యువజన విభాగం బాధ్యులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- మండల పార్టీ అధ్యక్షుడు- మహాలక్ష్మి వెంకట నరసయ్య



**నర్సంపేట ప్రతినిధి, జూన్ 02(తరంగాలు )**
నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ శ్రేణులు జాతీయ జెండా, గులాబీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నర్సయ్య,మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు,సర్పంచ్ దాసరి రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిక అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ తెచ్చిన వీరుడు కేసీఆర్ పోరాటాన్ని కొనియాడిన పార్టీ శ్రేణులు.ఈ సందర్భంగా ఖానాపురం మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ... నాడు మరుగున పడిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర కాంక్షను 2001లో కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీ స్థాపనతో మళ్లీ రగిల్చారని గుర్తుచేశారు. "తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో" అని కేసీఆర్ ప్రాణాలను పణంగా పెట్టి చేసిన ఆమరణ నిరాహార దీక్షే ఢిల్లీ పీఠాన్ని కదిలించి, ప్రత్యేక రాష్ట్ర కలని సాకారం చేసిందన్నారు. 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో ఎందరో అమరవీరులత్యాగాలనుకేసీఆర్ గారి అలుపెరగని రాజకీయ వ్యూహాలను కొనియాడారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ పదేళ్ల సువర్ణ పాలనలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఎదిగిందని, ఖానాపురం మండలంలోని గ్రామాలు కూడా ఎంతో అభివృద్ధి చెందాయనివివరించారు. తెలంగాణ అస్తిత్వాన్ని, హక్కులను కాపాడు కోవడానికి ఖానాపురం మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఖానాపురం మండల బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సొసైటీ డైరెక్టర్లు, వివిధ విభాగాల అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు మరియు గులాబీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రజలకు

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

- కడ్తాల్ మాజీ జెడ్పీటీసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్
- అమరుల త్యాగాలు, కేసీఆర్ నాయకత్వ ఫలితమే తెలంగాణ రాష్ట్రశీ

**కల్వకుర్తి జూన్ 2 తరంగాలు ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కర్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ ప్రజలకుతెలంగాణరాష్ట్రఆవిర్భావదినోత్సవశుభాకాంక్షలుతెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ప్రాణ త్యాగాలు చేసినఅమరవీరులు,ఉద్యమకారులు,విద్యార్థులు,ఉద్యోగుల సేవలను ఈ సందర్భంగా స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.దశాబ్దాల పాటు సాగిన తెలంగాణ ఉద్యమాన్నిప్రజలఆకాంక్షలకు అనుగుణంగావిజయవంతంగా నడిపించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనత బీఆర్ఎస్ అధినేత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ పేర్కొన్నారు. గాంధీజీ చూపిన అహింసా మార్గంలో సాగిన ఉద్యమాన్ని కేసీఆర్ ప్రజా ఉద్యమంగా మలిచి తెలంగాణ కలను సాకారం చేశారని అన్నారు.తెలంగాణ ఏర్పడిన అనంతరం కేసీఆర్ నాయకత్వంలోరైతుబంధు,రైతు బీమా,మిషన్ భగీరథ,మిషన్ కాకతీయ,కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, గురుకుల విద్యా వ్యవస్థ విస్తరణ,కేసీఆర్ కిట్, కంటి వెలుగు,డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా తెలంగాణ అభివృద్ధి ప్రస్థానం సాగిందన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం, అమరవీరుల స్మారక చిహ్నం, అమరవీరుల స్థూపం వంటి నిర్మాణాల ద్వారా ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకుఅందించేందుకు కేసీఆర్ కృషి చేశారని వారు పేర్కొన్నారు. ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే బీఆర్ఎస్ లక్ష్యమన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, ప్రకటించిన 420 హామీలు, రైతు భరోసా,మహిళలకు ఆర్థిక సహాయం, యువతకు ఉద్యోగాలు,నిరుద్యోగ భృతి వంటి హామీల అమలులో విఫలమైందని మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ విమర్శించారు. రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, కరెంట్ కోతలు, యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపాధి అవకాశాల కల్పన, బీసీ సంక్షేమం వంటి అంశాల్లో ప్రజల్లో అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలోనడిపించిన కేసీఆర్ పాలనతో పోలిస్తే ప్రస్తుత ప్రభుత్వానికి స్పష్టమైన దిశా నిర్దేశం కనిపించడం లేదన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర, అమరుల త్యాగాలను నేటి తరానికి తెలియజేస్తూ, కేసీఆర్ పాలనలో పదేళ్లలో సాధించిన సంక్షేమ, అభివృద్ధి విజయాలను ప్రజలకు చాటి చెబుతూ రాష్ట్ర ఆవిర్భావ దినోత్స వాన్నిపల్లెల్లో, పట్టణాల్లో ఘనంగా నిర్వహిం చాలని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ కోరారు.



## రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించిన పాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు



**జఫర్గడ్ ప్రతినిధి, జూన్ 2,(తరంగాలు)**: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని లిజఫర్గడ్ పాక్స్ కార్యాలయంలో పాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పేద ప్రజల సంక్షేమంతో పాటు తెలంగాణ రాష్ట్ర ఆర్థికవృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలిచేలా సరికొత్త విధానాలతో భవిష్యత్తు ప్రణాళికలు రూపొందిస్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. విద్యా, వైద్య, సాగు నీటి రంగాలకు పెద్ద పీట వేయడంతోపాటు మహిళా, రైతు, పేద వర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ మొగిలిపాక నర్సింగం, డైరెక్టర్లు కొడారి యాకయ్య , వాంకుడోత్ శంకర్ , కొత్త సాంబరాజు,లోకిని బుచ్చమ్మ ,స్థానిక సర్పంచ్ కుల్ల మోహన్,మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య,మాజీ ఎంపీపీ గుజ్జరి రాజు , మండల నాయకులుమండల యాదగిరి దొంతమల్ల సంతోష్ఓబులాపూర్ సర్పంచ్,గాదెపాక సుధాకర్ బాబు జ్యోతి యాకయ్య ,బానోతు భాస్కర్,పాక్స్ సెక్రెటరీ అంగడి భాస్కర్ సంఘ సిబ్బంది లింగంపల్లి రాజేష్ రావు, చీపురు రమేష్, యాకనాదం, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న



**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జూన్. 02, తరంగాలు**:మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయం నందు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేసిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత. అనంతరం అమరవీర స్తూపం వద్ద కొబ్బరికాయ కొట్టి తెలంగాణ సాధన కోసం పోరాడిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ అల్లం రమ నాగేశ్వర్ రావు,కమిషనర్, వార్డ్ కౌన్సిలర్స్, మార్కెట్ డైరెక్టర్స్,మండల నాయకులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు,అంగన్వాడి టీచర్లు,మహిళా సంఘాలు,అదికారులు,మున్సిపాలిటీ ఆర్పీలు, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గంట ప్రభాకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ, ఎమ్మెల్యే



**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జూన్. 02, తరంగాలు**:కేసముద్రం మండల కల్వల గ్రామానికి చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ్ రెడ్డి సోదరుడు గంట ప్రభాకర్ రెడ్డి ఇటీవలే ఆకస్మిక మృతి చెందగా మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు బలరాం నాయక్ , ఎమ్మెల్యే మురళి నాయక్ వారి ఇంటికి వెళ్లి ప్రభాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,జిల్లా అధికార ప్రతినిధి అంబటి మహేందర్ రెడ్డి,జూఎఎ సభ్యులు దస్రు నాయక్, రాష్ట్ర ఓబీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్,మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ్ రెడ్డి,మహబూబాబాద్ మున్సిపాల్ ఛైర్పర్సన్ జ్యోతి - రమేష్,మండల పార్టీ అధ్యక్షులు రాంరెడ్డి,గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,మాజీ జడ్పీటీసీలు బండారు వెంకన్న,హెచ్.వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు నీలం దుర్గేష్,చిలువేరు సమ్మయ్య గౌడ్,బానోత్ వెంకన్న,బండారు దయాకర్,కల్వల గ్రామ సర్పంచ్ సుజాత - రామచంద్రూ,గ్రామ పార్టీ అధ్యక్షులు గండి శ్రీనివాస్,మార్కెట్ డైరెక్టర్ అయు ఖాన్,జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు గూగులోత్ వంశీ నాయక్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ నాయక్,మహబూబాబాద్ వార్డు కౌన్సిలర్ లు అంబాల శివ కుమార్,దుప్పటి వినయ్ - స్పందన,పద్మం ప్రవీణ్,భాస్కర్, బొల్ల రాజు,చరణ్,నిమ్మల శ్రీను,నాయకులు ఎడ్ల వేణు,నర్సింగ శ్రీనివాస్ యాదవ్,విజయ లక్ష్మీ,రఫీ తదితరులు పాల్గొన్నారు.

# గీతాంజలి హై స్కూల్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





- **గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ - డాక్టర్ వేములపల్లి సుబ్బారావు**

నర్సంపేట ప్రతినిధి, జూన్:02( తరంగాలు) పోరాటాల పురిటి గడ్డ,రాజులు ఏలిన రతనాల గడ్డ,అమరుల త్యాగాలతోఅవతరించింది మా తెలంగాణ. ఇండ్లకు అనగదొక్కబడి తూర్పు సహనం చెమలే జీవనంగా బ్రతికిన ప్రజలు ముందు తరాల వారి భవిష్యత్తు కోసం ఎదురు తిరిగి ప్రాణాలు అలవోకగా వదిలి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం భారతదేశానికి ఒక ప్రత్యేకమైన రాష్ట్రంగా ముందుకు సాగుతుంది. అటువంటి చరిత్ర కలిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 02 తేదీని పురస్కరించు కొని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగానిర్వహించారు . ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు పాల్గొని జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అటువంటి రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో ముందుకు నడిపించవలసిన బాధ్యత మనందరి పైన ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. తదుపరి పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ రాజేష్ మాట్లాడుతూ రక్తం ఓడుతున్నా పోరాడిననేలను ,దాడులతో దగాపడ్డ నేలను చూసి ఆక్రోశించి సకల జనులు సమైక్యంగా ఒక్క తాటిపై నిలబడి ఎదురించి తిరగబడి సాధించి ఈ రాష్ట్ర భవిష్యత్తును మార్చారు. అటువంటి తెలంగాణ ప్రజలు వారి ఆత్మ బలిదానాలను గౌరవించి తెలంగాణ సాధించిన ఈరోజును మనందరం పండుగలాగ జరుపుకుంటామని తెలియజేసారు. తెలంగాణ అమరవీరుల ఆశయాలను బతికించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం చేసి రాష్ట్ర సాధనకు ప్రాణాలు అర్పించిన మహాను భావులు ఆత్మశాంతి కొరకు మౌనం పాటించి వారికి నివాళులు అర్పించారు.

# అమరుల త్యాగాల ఫలమే నేటి తెలంగాణ

- **మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



**నల్గొండ అర్బీ, జూన్ 2,తరంగాలు** :నల్లగొండ జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని, 13వ సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని నల్లగొండలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రోడ్లు అండ్ భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, జిల్లా ప్రజలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎందరో అమరవీరుల త్యాగఫలితంగా 4 కోట్ల ప్రజల 60 ఏళ్ల ప్రత్యేక రాష్ట్ర కల సాకారమైందని ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. నల్లగొండ జిల్లా విప్లవాల పురిటిగడ్డ అని, సాయుధ పోరాటం నుండి మలిదశ ఉద్యమం వరకు ఈ గడ్డ సింహభాగం పాత్ర పోషించిందని కొనియాడారు. నాడు ప్రజల ఆకాంక్ష కోసం తన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా విసిరికొట్టి, ఆమరణ నిరాహార దీక్షకు దిగిన చరిత్ర తనదని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రగతి పథంలో దూసుకుపోతోందని, నల్లగొండ జిల్లాను అభివృద్ధి, సంక్షేమంలో అగ్రభాగాన నిలబెట్టే బాధ్యత తనదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు జరుగుతున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికా" కార్యక్రమంలో భాగంగా జిల్లాలో సాధించిన వివిధ శాఖల ప్రగతి వివరాలను మంత్రి వెల్లడించారు.?మహాలక్ష్మి పథకం: జిల్లాలో మహిళలు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటివరకు 10 కోట్ల 83 లక్షల ఉచిత ప్రయాణాల ద్వారా రూ.508.85 కోట్ల లబ్ధి చేకూరింది. రూ.500 కే గ్యాస్ సిలిండర్ పథకం కింద 2,52,963 మంది లబ్ధిదారులకు రూ.44.12 కోట్ల సబ్సిడీ అందించడం జరిగిందని తెలిపారు. యాసంగి (2025-26) సీజన్ లో క్వింటాకు రూ. 2,389 మద్దతు ధర చెల్లించి, 459 కేంద్రాల ద్వారా 7,24,033 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి నల్లగొండ జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉంచిన జిల్లా కలెక్టర్ ను మంత్రి అభినందించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే 78,650 మంది రైతుల ఖాతాల్లో రూ.1223.88 కోట్లు జమ చేశారు. రైతు భరోసా కింద వానాకాలం, యాసంగి సీజన్లలో కలిపి వందల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయబడ్డాయని అలాగే జిల్లాలో రైతు రుణమాఫీ పథకం కింద 2,33,981 మంది రైతులకు రూ.2004.83 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయని తెలిపారు. జిల్లాలో 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే 2,51,117 మంది వినియోగదారులకు జీరో బిల్లులు జారీ చేయడం జరిగింది. దీనికోసం ప్రభుత్వం రూ.184.40 కోట్ల సబ్సిడీ భరించిందని అన్నారు. హైబ్రిడ్ యాన్యుటి మోడల్ కింద రాష్ట్రవ్యాప్తంగా రూ.13 వేల కోట్లతో పనులు జరుగుతుండగా, జిల్లాలో ఫేజ్-1 కింద 532.05 కి.మీ రహదారుల వెడల్పు పనులకు రూ.1457.66 కోట్లు మంజూరయ్యాయని ప్లాన్ నిధుల కింద రూ.949.95 కోట్లు, నల్లగొండ పట్టణంలో ఘాట్ రోడ్డు నిర్మాణానికి రూ.140 కోట్లు మంజూరై పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. రూ.20 కోట్లతో నల్లగొండ ఐటిఐ ప్రాంగణంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభించటం జరిగిందని,ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపడుతున్నామని,మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఈ ఏడాది నుండి బి.ఫార్మసీ, లా కాలేజీ తరగతులు ఈ ఏడాది ప్రారంభమవుతున్నాయని తెలిపారు. నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ 'అరైవ్-అలైవ్' కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, మాదకద్రవ్యాల నిర్మూలనకు గట్టి చర్యలు తీసుకుంటోందని అన్నారు.?జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులకు, జిల్లా కలెక్టర్ శ్రీ బి. చంద్రశేఖర్ కి , ఎస్పీ శరత్ చంద్ర పవార్ కి, జిల్లా అధికార యంత్రాంగానికి, బ్యాంకు అధికారులకు మరియు సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్న మీడియా మిత్రులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు మరియు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ అస్తిత్వాన్ని తెలియజేసేలా విద్యార్థులతో చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ చూపెట్టిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను మంత్రి అందజేశారు. తెలంగాణ రాష్ట్ర అమరుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం, శంకర్ నాయక్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవర్,అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ఆర్డీవో వై అశోక్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అష్రఫ్ అలీ, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, స్థానిక కార్పొరేటర్ కవిత, జిల్లా అధికారులు,ఇతర ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు హాజరయ్యారు.



## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు: జాతీయ జెండా ఆవిష్కరించిన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జూన్. 0 2, తరంగాలు:**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కేసముద్రం మున్సిపాలిటీ విలేజ్ లో ఆవిర్భావ దినోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ ఇచ్చిన త ల్లి సోనియా అమ్మకు శుభాకాంక్షలు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ అమరవీరులను స్మరించుకొని జోహార్లు తెలిపారు ఈ కార్యక్రమం కేసముద్రం విలేజ్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కత్తెర శాల శ్రీనివాస జాతీయ జెండా ఎగరవేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కీర్తి సురేందర్ మండల నాయకులు చిల్లం చర్ల సతీష్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ సోసకన్ల సుభాష్ రెడ్డి పెండ్యాల లక్ష్మణ్ గుబ వెంకన్న పోలేపల్లి చెన్నారెడ్డి కీర్తి సారయ్య ఎలపాటి యాకోబ్ రెడ్డి ఉల్లి వెంకటేశ్వర్లు మాజీ వార్డ్ మెంబర్ గుండు లక్ష్మీనారాయణ జీలకర్ర బాబు గుండు సాయిలు వల్లందాస్ వెంకన్న కొలిపాక శ్రీనివాస్ ఎండి అమీర్ కీర్తి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నరసింహ గౌడ్ నూతన కారును స్వయంగా నడిపి ప్రారంభించిన

- కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్రఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్



**కల్వకుర్తి జూన్ 2 తరంగాలు ప్రతినిధి**
కడ్తాల్ మండల కేంద్రంలో కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ ను అభిమానించే వ్యక్తి కెవిఎన్ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యజమాని నరసింహ గౌడ్ నూతన కారును కొనుగోలు చేయడం జరిగింది. ఇట్టి కారును కడ్తాల్ మాజీ జడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ తను ఎంతగానో అభిమానించే నరసింహ గౌడ్ కోరిక మేరకు స్వయంగా కారును నడిపి ప్రారంభించారు. ముందు ముందు కె.వి.ఎన్ సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ లాభాల్లో వెళ్లాలని నరసింహ గౌడ్ ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కేవీఎన్ సీడ్స్ ప్రవేట్ లిమిటెడ్ కంపెనీ యజమాని నరసింహ గౌడ్ కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## నాడెం సరోజన చిత్రపటానికి శ్రద్ధాంజలి

- నవభారత్ పత్రికా విలేకరి నాడెం యుగేందర్ ను పరామర్శించిన
- నాడెం కుటుంబ సభ్యులు, మిత్రులు



**నర్సంపేట ప్రతినిధి, జూన్:02(తరంగాలు )**
నర్సంపేట పట్టణానికి చెందిన నవభారత్ పత్రికా విలేకరి నాడెం యుగంధర్ మాతృ మూర్తి నాడెం సరోజన గారు ఇటీవల అనారోగ్యంతో గత మంగళవారం మే 26 రోజున స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న నాడెం కుటుంబ సభ్యులు, పలువురు ప్రముఖులు, మిత్రులు నాడెం యుగంధర్ ను వారి కుటుంబ సభ్యులను శోకసంద్రంలో మునిగి పోయిన వారి నివాసంలో కలిసి దివంగత సరోజన గారి చిత్ర పటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మాతృమూర్తిని కోల్పోయి తీవ్ర దుఃఖంలో ఉన్న యుగంధర్ మరియు కుటుంబ సభ్యులను ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పరామర్శించిన వారిలో నాడెం కుటుంబ సభ్యులైన రాష్ట్ర ఖనిజాభి వృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ నాడెం శాంతి కుమార్ తో పాటు కుటుంబ సభ్యులైన కరుణాకర్, నాగేష్, శ్రీనివాస్, సుధాకర్, రాజు, రామకృష్ణ, సాగర్, రాజేందర్, క్రాంతి, రాజ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థినికి ఘనంగా సన్మానం

**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జూన్. 0 2, తరంగాలు:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బందెల రాజు జాతీయ జెండా ఆవిష్కరణ గావించారు అనంతరం 2025 - 26 సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో కేసముద్రం మండలంలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని మొహమ్మద్ ఆఫ్రా నిక్షత్ ను ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఘనంగా సత్కరించారు. అలాగే 500 పైగా మార్కులు సాధించిన మరో ఆరుగురు విద్యార్థులు జుజ్జురు ఝాన్సీ, మొహమ్మద్ నఫియా, సనుప మహేష్, తాటికొండ తేజన్య, మొహమ్మద్ అలీషా అబీబా, జాటోత్ శివరాం కూడా సన్మానించడం జరిగింది. అనంతరం బడిబాట కార్యక్రమంపై సన్నాహక సమావేశం నిర్వహించి ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు రాజు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థుల కు గుణాత్మక విద్య ను అందించేవే ప్రభుత్వ బడులు. ఇలాంటి ప్రభుత్వ పాఠశాల లో మట్టిలో మాణిక్యాలను తయారు చేసే బాధ్యత మనమంతా తీసుకోవాలని, ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు భవిష్యత్ లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. మండల కేంద్రంలో ఉన్న పాఠశాల అడ్మిషన్లను అధిక స్థాయిలో చేయించి భవిష్యత్తులో ప్రతి విద్యార్థి కూడా ప్రభుత్వ పాఠశాలలో నే చదువుకునే విధంగా ఉపాధ్యాయుల కృషి చేయాలని చెప్పడం జరిగింది. అలాగే బడిబాట గోడపత్రికను కూడా ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం ఆవిష్కరించడం జరిగింది. మొహమ్మద్ ఆఫ్రా నిక్షత్ పీఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ కేసముద్రం పాఠశాలలో చదివిన ఈ అమ్మాయి నిరుపేద కుటుంబానికి చెందినది. నాన్న అహ్మద్ అలీ, తల్లి కాంట్రాక్టు ఉద్యోగిని. అయినా



నిరుత్సాహం చెందకుండా పోటీ ఏదైనా జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో ఈ అమ్మాయి మొదటి స్థానం సాధించాల్సిందే. పాఠశాల నుండి మండల స్థాయిలో ఏ కార్యక్రమం నిర్వహించిన ఈ అమ్మాయి ఇదే మొదటి స్థానం అమ్మాయి మహబూబాబాద్ జిల్లా స్థాయిలో అలాగే రాష్ట్రస్థాయిలో నిర్వహించిన చాలా కార్యక్రమాలకు హాజరై మన పాఠశాల మన మండలం మన జిల్లా యొక్క కీర్తని రాష్ట్రస్థాయిలో చాటడం జరిగింది. గణితం, సైన్స్, సోషల్ అలాగే టి షాట్ వారు నిర్వహించిన వివిధ పోటీలలో మొదటి స్థానం సంపాదించి రాష్ట్ర స్థాయి దాకా వెళ్లడం జరిగింది. అలాగే పదవ తరగతి ఫలితాలలో కూడా 566 మార్కులతో మండలంలోని ప్రథమ స్థాయిలో నిలిచి పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఆఫ్రా ను హృదయపూర్వకంగా అభినందించడం జరిగింది.




# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మహబూబాబాద్జిల్లాప్రతినిధిజూన్. 02 ,తరంగాలు:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్,జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ఎస్పీ డాక్టర్ శబరిష్, డిఎఫ్ఓ విశాల్ బత్తుల, అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, ఇంచార్జ్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, జడ్పీ సీఈవో పురుషోత్తం,ఆర్డిఓ క్రిష్ణవేణి, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు,తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు, జిల్లా అభివృద్ధి పై ప్రభుత్వ



విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ ప్రసంగించారు,రెండవ దశ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు అందచేశారు,అంతకు ముందు కోర్టు సెంటర్లో తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు,అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా విద్యా శాఖ, ఆశ్రమ పాఠశాల విద్యార్థులు,తెలంగాణ సాంస్కృతిక సారథి వారు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి, ఈ వేడుకల్లో మహబూబాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు జ్యోతి, జిల్లా రెవెన్యూ అధికారి నాగలక్ష్మి, అన్ని విభాగాల జిల్లా అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# దేశంలోనే తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ అత్యుత్తమైనది

- జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు,సిబ్బందికి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. జిల్లా ఎస్పీ డా. శబరీష్

మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జూన్. 02, తరంగాలు:తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా. శబరీష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ దేశంలోనే అత్యుత్తమ పోలీసు వ్యవస్థలలో ఒకటిగా గుర్తింపు పొందిందని



తెలిపారు. ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తూ తెలంగాణ పోలీసుల ప్రతిష్ఠను మరింత పెంచేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం విశిష్ట సేవలు అందించిన పోలీసు అధికారులకు, సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ సేవా పతకాలు, సేవా పతకాలను జిల్లా ఎస్పీ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, , పతక గ్రహీతలు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

THARANGALU DAILY NEWS

బుధవారం, 03 జూన్, 2026

జాతీయ దిన పత్రిక

తరంగాలు

(సంపాదకీయం)

# పరుగే ఆరోగ్యానికి దిక్సూచి

- తగ్గుతున్న శారీరక శ్రమ
- పెరుగుతున్న ఆరోగ్య ముప్పు
- పరుగుతో కొత్త జీవనం



డెస్క్, జూన్ 2తరంగాలు ప్రపంచ పరుగు దినం అనేది కేవలం ఒక క్రీడా కార్యక్రమానికి సంబంధించిన రోజు కాదు. ఇది మన ఆరోగ్య పరిస్థితిని పరిశీలించుకునే సందర్భం. ఆధునిక జీవనశైలి మనిషికి ఎన్నో సౌకర్యాలను అందించినప్పటికీ, అదే సమయంలో శారీరక చలనాన్ని గణనీయంగా తగ్గించింది. రోజువారీ జీవితంలో నడక, పరుగు వంటి సహజ అలవాట్లు కనుమరుగవుతున్నాయి. ఫలితంగా ఆరోగ్య సమస్యలు వేగంగా పెరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పరుగు ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ ప్రపంచ పరుగు దినం సమాజానికి ఒక ముఖ్యమైన సందేశాన్ని అందిస్తోంది. ఒకప్పుడు మనిషి జీవితం మొత్తం శారీరక శ్రమతో ముడిపడి ఉండేది. పొలాల్లో పని చేయడం, కాలినడకన ప్రయాణించడం, శారీరక కృషి ఆధారిత జీవన విధానం ఆరోగ్యాన్ని సహజంగా కాపాడేది. కానీ నేడు యంత్రాలు మనిషి పనిని భర్తీ చేశాయి. కార్యాలయాల్లో గంటల తరబడి కూర్చోవడం, ఇంట్లో కూడా ఎక్కువ సమయం తెరల ముందు గడపడం సాధారణంగా మారింది. ఈ మార్పులు సౌకర్యాలను పెంచినా ఆరోగ్యానికి మాత్రం కొత్త సవాళ్లను తెచ్చిపెట్టాయి. ప్రపంచ ఆరోగ్య రంగాన్ని ప్రస్తుతం అత్యంతగా కలవరపెడుతున్న అంశాల్లో జీవనశైలి వ్యాధులు ప్రధానమైనవి. మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బులు, ఊబకాయం వంటి సమస్యలు చిన్న వయస్సులోనే కనిపిస్తున్నాయి. వీటి వెనుక ఆహారపు అలవాట్లు ఒక కారణం అయితే, శారీరక చలనం లేకపోవడం మరింత పెద్ద కారణంగా నిలుస్తోంది. రోజువారీ జీవితంలో కొద్దిసేపు పరుగు తీసే అలవాటు అనేక వ్యాధులను దూరం చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంది.

పరుగు అనేది ఖర్చుతో కూడుకున్న వ్యాయామం కాదు. ప్రత్యేక పరికరాలు అవసరం లేదు. ఖరీదైన సభ్యత్వాలు అవసరం లేదు. ఎక్కడైనా, ఎప్పుడైనా ప్రారంభించగలిగే సులభమైన వ్యాయామం. అందుకే ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది దీనిని తమ ఆరోగ్య రహస్యంగా భావిస్తున్నారు. ప్రతి వ్యక్తి తన సామర్థ్యానికి అనుగుణంగా పరుగును అలవాటు చేసుకుంటే ఆరోగ్య పరిరక్షణ మరింత సులభమవుతుంది. పరుగుతో గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరంలో రక్తప్రసరణ సక్రమంగా జరిగి అన్ని అవయవాలకు అవసరమైన ఆక్సిజన్ అందుతుంది. ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుంది. శరీరంలోని అదనపు కొవ్వు కరిగిపోతుంది. శారీరక దృఢత్వం పెరగడంతో పాటు రోగనిరోధక శక్తి కూడా బలపడుతుంది. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రకృతి అందించిన అత్యంత సులభమైన మార్గాల్లో పరుగు ఒకటి.

మానసిక ఆరోగ్య పరిరక్షణలో కూడా పరుగు కీలక పాత్ర పోషిస్తుంది. ప్రస్తుతం ఒత్తిడి, ఆందోళన, నిరాశ వంటి సమస్యలు సమాజంలో వేగంగా పెరుగుతున్నాయి. పరుగు సమయంలో శరీరంలో విడుదలయ్యే రసాయనాలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయి. మనసును ప్రశాంతంగా ఉంచుతాయి. రోజువారీ ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తాయి. అందుకే వైద్య నిపుణులు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా పరుగు అలవాటు అవసరమని సూచిస్తున్నారు. పిల్లల విషయంలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. ఒకప్పుడు ఆటస్థలాల్లో పరుగులు తీసిన పిల్లలు ఇప్పుడు మొబైల్ ఫోన్లు, వీడియో ఆటలకే పరిమితమవుతున్నారు. బహిరంగ క్రీడలు తగ్గిపోవడంతో శారీరక ఎదుగుదలపై ప్రభావం పడుతోంది. పాఠశాలలు, తల్లిదండ్రులు కలిసి పిల్లల్లో పరుగు, క్రీడల పట్ల ఆసక్తి పెంచాల్సిన అవసరం ఉంది. ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం చిన్ననాటి నుంచే మంచి అలవాట్లు పెంపొందించాలి.

నగరాల అభివృద్ధి కూడా పరుగు సంస్కృతికి అనుకూలంగా ఉండాలి. నడక మార్గాలు, పార్కులు, క్రీడా మైదానాలు, బహిరంగ వ్యాయామ ప్రాంతాలు పెరగాలి. ప్రస్తుతం అనేక నగరాల్లో ఖాళీ ప్రదేశాలు తగ్గిపోవడంతో ప్రజలకు వ్యాయామ అవకాశాలు పరిమితమవుతున్నాయి. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి మౌలిక సదుపాయాలు కూడా అంతే ముఖ్యమైనవి. ఈ విషయంలో ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ప్రపంచ పరుగు దినం ప్రతి ఒక్కరికీ ఒక ప్రశ్నను ముందుకు తెస్తోంది. మన ఆరోగ్యానికి మనం నిజంగా ఎంత సమయం కేటాయిస్తున్నాం? ఉద్యోగం, వ్యాపారం, చదువు, వినోదం కోసం గంటల తరబడి సమయం కేటాయించే మనం, ఆరోగ్యం కోసం కొన్ని నిమిషాలు కూడా వెచ్చించకపోవడం ఆలోచించాల్సిన విషయం. ఆరోగ్యం కోల్పోయిన తర్వాత పశ్చాత్తాపపడటానికి బదులుగా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమ మార్గం. ప్రపంచ పరుగు దినం సందర్భంగా ప్రతి వ్యక్తి ఒక చిన్న సంకల్పం చేసుకోవాలి. ప్రతిరోజూ కొంత సమయం నడకకు లేదా పరుగుకు కేటాయించాలని నిర్ణయించుకోవాలి. ఆరోగ్యకరమైన వ్యక్తులే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలరు. పరుగుతో ప్రారంభమయ్యే ఈ చిన్న మార్పు వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాదు, మొత్తం సమాజ భవిష్యత్తును కూడా ప్రభావితం చేసే శక్తిని కలిగి ఉంది. అందుకే పరుగు కేవలం వ్యాయామం కాదు, ఆరోగ్యవంతమైన జీవన విధానానికి ప్రతీక.

# పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- వెంకట్రావు పల్లె గ్రామ సర్పంచ్ కుల్ల పావని యాకాంతం



**వర్ధన్నపేట ప్రతినిధి, జూన్ 2,తరంగాలు** :-పేద కుటుంబాలకు సొంతింటి కలలను సహకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వెంకట్రావు పల్లె గ్రామ సర్పంచ్ కుల్ల పావని యాకాంతం అన్నారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిర్మించిన గృహాల గృహప్రవేశ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు, వెంకట్రావు పల్లె గ్రామ సర్పంచ్, కుల్ల పావని యాకాంతం లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం వర్ధన్నపేట మండలంలోని వెంకట్రావు పల్లె గ్రామంలో కొత్తగా నిర్మించిన ఇంటిలో కుటుంబ సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు పల్లె గ్రామ సర్పంచ్ కుల్ల పావని యాకాంతం లు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు నాణ్యమైన గృహాలను అందిస్తున్నామని తెలిపారు. ప్రతి పేద కుటుంబం గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి సొంత ఇల్లు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తమకు ఇల్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గృహప్రవేశ కార్యక్రమంలో ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు చిక్కొండ ఎల్లమ్మ, యాకయ్య మరియు భాషబోయిన స్వరూప రాములు, వెంకట్రావు పల్లె గ్రామ కార్యదర్శి రోజా, ఉప సర్పంచ్ గొలుసుల మహేందర్, గ్రామ వార్డు సభ్యులు, బొల్లం అర్చన శేఖర్, జడ అనిత రాజు, గొట్టం చిరంజీవి, చెన్న రాజు, బొల్లం కుమారస్వామి, మిట్టపల్లి రమేష్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ వలిభాష, వివో అధ్యక్షురాలు బొల్లం యాకలక్ష్మి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం,అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోంది

- వెంకట్రావు పల్లె గ్రామ సర్పంచ్ కుల్ల పావని యాకాంతం



**వర్ధన్నపేట ప్రతినిధి, జూన్ 2,తరంగాలు** :రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని వెంకట్రావు పల్లె గ్రామ సర్పంచ్ కుల్ల పావని యాకాంతం తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో వెంకట్రావు పల్లె గ్రామ సర్పంచ్ కుల్ల పావని యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతంలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ అమరవీరల పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా కుల్ల పావని,యాకాంతంమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దశాబ్దాల పాటు సాగిన ప్రజల ఆకాంక్షను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందన్నారు. 60 ఏళ్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన సోనియా గాంధీ నాయకత్వాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రైతులు, మహిళలు, యువత, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. తెలంగాణను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలను వెంకట్రావు పల్లె గ్రామ సర్పంచ్ కుల్ల పావని,యాకాంతం గ్రామ ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెంకట్రావు పల్లె గ్రామ కార్యదర్శి రోజా, ఉపసర్పంచ్ గొలుసుల మహేందర్, గ్రామ వార్డు నెంబర్స్ బండ సరిత, బొల్లం అర్చన శేఖర్, జడ అనిత రాజు, గొట్టం చిరంజీవి, చెన్నా రాజు, బొల్లం కుమారస్వామి, మిట్టపల్లి రమేష్, వివో బొల్లం యాకలక్ష్మి, అంగన్వాడీ టీచర్ చిదుముల్ల సుభద్ర, కముటం సూరయ్య, కారాబార్ చిక్కొండ రాజు, గ్రామపంచాయతీ సిబ్బంది మిట్టపల్లి సాయిలు, వెంగతల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని మోడల్ గా తీర్చిదిద్దుతాం

- రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- దేవాలయం అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన సిహెచ్ వెంకట్ రెడ్డి
- నల్గొండ అర్సీ,



**జూన్ 2, తరంగాలు** : నల్గొండ జిల్లా, కనగల్ మండలం, ధర్వేశిపురం లో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని మోడల్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. తాను మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దేవాలయ అభివృద్ధికి అన్ని రకాల సహాయ ,సహకారాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగానే రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద కళ్యాణమండపము, వాటర్ ట్యాంకు కట్టించడం జరిగిందని, 50 కోట్ల రూపాయల కేంద్ర రహదారుల నిధులతో నల్గొండ నుండి ధర్వేశిపురం వరకు రహదారిని నిర్మించనున్నామని, టెండర్ పూర్తయిందని రేపటినుండి పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అలాగే ధర్వేశిపురం ప్రాంతంలో ఒక పెద్ద ఇండస్ట్రీని ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు మంత్రి వెల్లడించారు. 239 కోట్ల రూపాయలతో ధర్వేశిపురం మీదుగా గుర్రంపోడు- కొండమల్లేపల్లి- దేవరకొండ- డిండి వరకు హ్యాం రోడ్డు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.మంగళవారం ఆయన ధర్వేశిపురం లోని శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం మంత్రి మాట్లాడుతూ ధర్వేశిపురం ను మోడల్ గా తీర్చిదిద్దడంలో భాగంగా త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రిని ధర్వేశిపురానికి తీసుకురానట్లు తెలిపారు. ఎక్కడైనా రహదారులు బాగుంటేనే అన్ని సౌకర్యాలు ఉంటాయని చెప్పారు. రాష్ట్రంలో 1300 కోట్ల రూపాయలతో 480 రోడ్లను డబుల్ రోడ్లు చేసేందుకు టెండర్లు పూర్తి చేయడం జరిగిందని వెల్లడించారు. ధర్వేశిపురం, కనగల్ మండలం లో ఇండ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. నల్గొండ జిల్లా అభివృద్ధిలో భాగంగా ఏఎమ్మార్పీ కాలువల లైనింగ్ చేపట్టడం జరిగిందని ,రానున్న 2 ఏళ్లలో ఎస్ఎల్ బిసీ సోరంగం పూర్తయితే రెండు పంటలు పండుతాయని చెప్పారు. నల్గొండ పట్టణ అభివృద్ధిలో భాగంగా 900 కోట్ల రూపాయలతో పట్టణం చుట్టూ రింగ్ రోడ్డును నిర్మిస్తున్నామని, నల్గొండ పట్టణంలో తాగునీటి ట్యాంకులతో పాటు, విద్యాభివృద్ధికి అనేక చర్యలు చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగానే బొట్టు గూడా ప్రభుత్వ పాఠశాలను అత్యంత అద్భుతంగా కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామాలకు రోడ్లు, సిసి రోడ్లతో పాటు, డ్రైన్లు ఇవ్వనుందని ఇవన్నీ పూర్తయితే గ్రామాల రూపు రేఖలు మారుతాయని మంత్రి తెలిపారు.రేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవాలయ నూతన ధర్మకర్తల మండలి అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన సిహెచ్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ధర్వేశిపురం ఎల్లమ్మ అమ్మవారి దేవాలయ అభివృద్ధికి రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి ఆధ్వర్యంలో 10 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, ఇదివరకే ఐదు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని, తక్కిన 5 కోట్లతో పనులు చేపడతామని ,రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారి దేవాలయాన్ని పూర్తిగా పునర్నిర్మించడం జరుగుతుందని, ధర్వేశిపురం లో అంగన్వాడీ కేంద్రాన్ని ,అలాగే పాఠశాలకు వెళ్లే రహదారిని మంజూరు చేయాలని మంత్రితో విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా రేణుక ఎల్లమ్మ అమ్మవారి కి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు, దేవాదాయశాఖ అధికారులు మంత్రికి పూర్ణకుంభం, మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు.

నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి ,డిఎస్పీ శివరాం రెడ్డి, ఎండోమెంట్ అధికారులు, కనగల్ తహసిల్దార్ పద్మ, రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం ఈవో తదితరులు మంత్రి వెంట ఉన్నారు. కాగా ధర్మకర్తల మండలి సభ్యులు తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన ఎస్సై సాయిబాబు



**వర్ధన్నపేట ప్రతినిధి, జూన్ 2,తరంగాలు** : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట మండలంలోని పోలీస్ స్టేషన్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సాయిబాబు జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు సిబ్బందికి, మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటారని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించి సమాజ అభివృద్ధికి భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు, పోలీసు సిబ్బంది దామోదర్, సోము, రంజిత్,అజయ్, రవి, కల్పన రెడ్డి, విజయసాగర్, రాజు రెడ్డి, నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## అమరుల త్యాగాలు చిరస్మరణీయం

• త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన తహసీల్దార్ విజయ్ సాగర్



**వర్ధన్నపేట ప్రతినిధి, జూన్ 2,తరంగాలు** : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను అర్పించిన అమరుల త్యాగాలు ఎప్పటికీ చిరస్మరణీయమని వర్ధన్నపేట తహసిల్దార్ విజయ్ సాగర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల తహసిల్దార్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులు చేసిన త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిబద్ధతతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ఆర్ ఐ అసిఫ్ ,భరత్ రెడ్డి,సిబ్బంది, పాల్గొన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జాతీయ జెండా ఆవిష్కరించిన ఎక్సైజ్ సీఐ స్వరూప





**వర్ధన్నపేట ప్రతినిధి, జూన్ 2,తరంగాలు** : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ స్వరూప జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరులకు నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులు చేసిన త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు.తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఉద్యమకారుల పాత్ర ఎంతో కీలకమని పలువురు నాయకులు పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం విద్యార్థులు, యువత, ఉద్యోగులు మరియు ప్రజలు చేసిన ఉద్యమం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ,ఎస్ఐ గంగాధర్, ఎక్సైస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఇల్లందలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





• జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ

**వర్ధన్నపేట ప్రతినిధి, జూన్ 2,తరంగాలు** : వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,మండల మహిళా అధ్యక్షురాలు మరుపట్ల అరుణ సాయి,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ ఆవిష్కరించారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. రైతులు, మహిళలు, యువత మరియు పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. భారతదేశంలో 29వ రాష్ట్రంగా జూన్ 2 2014న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లంద గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు రాజేంద్ర ప్రసాద్, మహిళ నాయకురాలు పోశాల అరుణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గడ్డం సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిర్రు సురేందర్, దేవస్థాన డైరెక్టర్ మైదాము బుచ్చిమల్లు, ఎద్దు శ్రీనివాస్, అయినవోలు దేవస్థానం డైరెక్టర్ గుంటి కుమారస్వామి, దుప్పెల్లి ఏలియా, జోగుల పరుశురాములు,భాష బోయిన ప్రవీణ్, సుధాకర్,సాయిలు, జోగుల భాస్కర్, సాంగినేని రాజు,తుళ్ల జేలు,ఎద్దు రాజకుమార్, ఎండి సాఫియా యాకుబ్ పాషా, మైదం శ్రీను, ఆరూరి అనిల్, టేకులగూడెం రవి, కొంగ రతన్, భూక్య దేవన్న,భూక్య మల్లు, తదితరులు పాల్గొన్నారు.



# అమరవీరుల త్యాగాలను తెలంగాణ సమాజం ఎప్పటికీ మరువదు

## జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు



వర్ధన్నపేట ప్రతినిధి , జూన్ 2, తరంగాలు :ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు, విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు మరియు అమరవీరుల త్యాగాలను తెలంగాణ సమాజం ఎప్పటికీ మరువదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు జాతీయ జెండాను ఆవిష్కరించి,అమరవీరులకు నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనేది ఎన్నో ఏళ్ల ఉద్యమాలు, త్యాగాలు, ఆకాంక్షలు, అమరవీరుల బలిదానాల ఫలితమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తూ దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రస్తుతం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శక పాలన, ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతోందని అన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ముఖ్యంగా రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, కార్మికులు, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుంటోందని పేర్కొన్నారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేసి, ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో మౌలిక వసతుల కల్పన, రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యం, సాగునీటి రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారని పేర్కొన్నారు.

రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడం, ఉపాధి అవకాశాలు పెంచడం, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించడం వంటి అంశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టితో ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా "ప్రజల ప్రభుత్వం"గా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు.

తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులర్పిస్తూ, రాష్ట్ర సాధన కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారుడికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ మరియు రాష్ట్ర ప్రజలందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు, యువజన నాయకులు, మహిళా నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







## జాతీయ జెండా ఆవిష్కరించిన ఎంపీడీవో వెంకటరమణ



**వర్ధన్నపేట ప్రతినిధి, జూన్ 2,తరంగాలు** : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటరమణ జాతీయ పతాకాన్ని ఆవిష్క రించి అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ జమ్మిలాల్ , శ్రీ నగేష్ ఏపీ ఓ , మండల వ్యవసాయ అధికారి, ఆఫీస్ స్టాప్ పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య





వర్ధన్నపేట ప్రతినిధి, జూన్ 2,తరంగాలు : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వర్ధన్నపేట మండలం ఇల్లంద మార్కెట్ యార్డ్ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య ఘనంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం అమరుల త్యాగాలను స్మరించుకుని వారికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సిరికొండ కృష్ణా రెడ్డి, డైరెక్టర్లు బచ్చు గంగాధర్ రావు, మల్యాల దేవేందర్, కర్ర మాలతి రెడ్డి, ఎండీ మహమ్మద్, ఎండీ ఖాజా బాయ్, అల్లా కొమురయ్య, ఖాటాబోయిన సంపత్, బండి సంపత్, అంగోత్ నాను నాయక్, పుల్లూరి దామోదర్, పాబ్బతి సంపత్, మార్కెట్ సిబ్బంది, రైతులు మరియు హమాలీలు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన ఎస్సై ముత్యం రాజేందర్



రాయపర్తి, జూన్ 2,తరంగాలు : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయపర్తి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ముత్యం రాజేందర్ ఘనంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ప్రజలు, పోలీసులు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు.అమరుల త్యాగాలను స్మరించుకుని వారికి నివాళులర్పించారు. అనంతరం పోలీసు సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీమిండియాతో అఫ్ఘనిస్థాన్ టీ 20 సిరీస్

### భారత్ వేదికగా సాగనున్న మ్యాచ్ లు

క్రికెట్ చరిత్రలోనే తొలిసారిగా ఒక క్రికెట్ జట్టు తమ సొంతగడ్డ మీదే అతిథి జట్టుగా మారనుంది. టీమిండియాతో అఫ్ఘనిస్థాన్ ఆడనున్న టీ 20 సిరీస్‌కు భారత్ వేదిక కానుండటం విశేషం. ఈ మేరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాకపోయినా.. సెప్టెంబర్‌లో భారత్‌ను హోం గ్రౌండ్‌గా చేసుకుని అఫ్ఘనిస్థాన్ జట్టు టీమిండియాతో టీ 20 సిరీస్ ఆడనున్నట్లు సమాచారం. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ క్రికెట్ స్టేడియం వేదికగా ఈ సిరీస్ జరగనుందని తెలుస్తోంది.భారత్ - అఫ్ఘనిస్థాన్ క్రికెట్ చరిత్రలో తొలిసారిగా అఫ్ఘనిస్థాన్ జట్టు భారత్‌ను హోస్ట్ చేయబోతోంది. సాధారణంగా హోస్ట్ చేసే జట్టు తమ సొంత దేశం వేదికగానే మ్యాచ్‌లు ఆడుతుంది.

## సొంతింటి కలను నిజం చేయడమే

# ప్రజా ప్రభుత్వ లక్ష్యం







- ఇందిరమ్మ ఇంటి పథకంతో పేదల కుటుంబాల్లో వెలుగులు
- ఆనందోత్సవాల మధ్య ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు
- ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి,లబ్ధిదారుల ఆనందంలో పాలుపంచుకున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
- గుడిసెల జీవితం నుండి భద్రమైన ఇంటికి చేరుకోవడం సంతోషంగా ఉంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు



**వర్ధన్నపేట ప్రతినిధి, జూన్ 2,తరంగాలు** : ఇందిరమ్మ ఇండ్ల పథకం పేద ప్రజలకు భద్రమైన నివాసాన్ని అందించడమే కాకుండా వారి జీవితాల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు . వర్ధన్నపేట మండలం కట్రియాల, కడారి గూడెం గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిర్మించిన కొత్త ఇళ్లలో లబ్ధిదారులతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆనందోత్సవాల మధ్య నూతన ఇందిరమ్మ గృహాలను ప్రారంభించారు. దింతో గ్రామాలలో పండగ వాతావరణం నెలకొంది.ఈ సందర్బంగా లబ్ధిదారులకు ఎమ్మెల్యే నూతన వస్త్రాలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సొంతింటి కల కోసం ఎదురుచూసిన పేద కుటుంబాలు కొత్త ఇంట్లో అడుగుపెట్టడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయని, పేద ప్రజలకు సొంతింటి కరణం నిజం చేసే దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇంటి పథకం ఎంతోమంది నిరుపేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతోందని అన్నారు. ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి ఒక కల అని ఆ కలను సాకారం చేయడంలో ఇందిరమ్మ ఇంటి పథకం కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వం పారదర్శకంగా అర్హుల ఎంపిక చేపట్టి ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందేలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో తహసిల్దార్ విజయ్ సాగర్, ఎంపీడీవో వెంకటరమణ, హౌసింగ్ ఏఈ మమత తదితరులు పాల్గొన్నారు.గుడిసెల జీవితం నుంచి భద్రమైన ఇంటికి చేరుకోవడం సంతోషంగా ఉందిఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా గుడిసెల్లో, అద్దె ఇళ్లలో ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవించిన తమకు ఇప్పుడు భద్రమైన పక్కా ఇల్లు లభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.వర్షాలు, ఎండలు వచ్చిన ప్రతిసారీ భయాందోళనల మధ్య జీవించాల్సి వచ్చేదని, ఇప్పుడు కొత్త ఇంటిలో ప్రశాంతంగా జీవించే అవకాశం కలిగిందని మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. చిన్నారులకు కూడా సురక్షిత వాతావరణం ఏర్పడిందని తెలిపారు.ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం తమ జీవితాల్లో కొత్త వెలుగులు నింపిందని లబ్ధిదారులు పేర్కొన్నారు. సొంత ఇంటితో కుటుంబానికి గౌరవం పెరిగిందని, భవిష్యత్తుపై నమ్మకం మరింత బలపడిందని అన్నారు.ఈ సందర్బ ంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు దేవస్థానం చైర్మన్ కమ్మగొని ప్రభాకర్ గౌడ్, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా, సర్పంచులు పింగిలి నాగమణి, చీటూరి రాజు, ఉపసర్పంచ్ రవీందర్, మైనార్టీ నాయకులు అక్బర్, నాంపల్లి యాదగిరి, మహమ్మద్ చోటే, శ్రీపాది సతీష్, మరుపట్ల సాయికుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత, ఈగ దామోదర్, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





వర్ధన్నపేట ప్రతినిధి, జూన్ 2,తరంగాలు బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు అడుపరాజు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాయపురం కుమార్ స్వామి, నాంపల్లి యాకయ్య, కొండేటి సత్యం, సోమిరెడ్డి,మల్లెపాక అనిల్, చిరంజీవి, సుంకరి బాబు, కొండా రాజ్ కుమార్, కార్తీక్, ముళ్లపాక రాకేష్, వినోద్ నాయక్, వెలిశాల రాకేష్, దుర్గయ్య, కారంగుల శీనివాస్,బీజేవైఎం అధ్యక్షుడు మహంతి,బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.